

తెలంగాణ

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 272 శుక్రవారం 6 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

జార్జియా సెనేట్ స్థానాన్ని నిలబెట్టుకున్న జాన్ ఒసాఫ్

రిపబ్లికన్ అభ్యర్థి మైక్ కాలిన్స్ పై విజయం
2028 అధ్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతారనే చర్చ
ఒబామాతో పోలికలు తెస్తున్న ప్రసంగ శైలి
ట్రంప్ పాలన పై ఒసాఫ్ తీవ్ర విమర్శలు 2



హర్మూజ్ జలసంధిలో భారత నౌకల రాకపోకలకు ఇరాన్ అనుమతి

భారత్, చైనా, ఇరాక్, ఖతార్ నౌకలకు ఎలాంటి ఆంక్షలు ఉండవని ప్రకటన
ఔషధాల దిగుమతికి వీలుగా భారత్‌కు ఈ వెసులుబాటు కల్పించినట్లు వెల్లడి
భారత్, చైనాలు ట్రాన్సిట్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం


2

హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల భవనాలకు నిధులు



ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం రూ. 88.50 కోట్లు మంజూరు
భూములు వెనక్కి తీసుకుంటారనే ప్రచారంలో నిజం లేదని స్పష్టీకరణ
నిర్మాణాల్లో జాప్యం జరిగితే సంఘాలదే బాధ్యత అని మంత్రి పొన్నం హెచ్చరిక

గ్లోబల్ సమ్మిట్‌కు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేయాలి

గ్లోబల్ సమ్మిట్‌కు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతి ప్రతినిధికి ఒక లైజనింగ్ అధికారిని నియమించాలని దిశానిర్దేశం చేశారు. గురువారం తెలంగాణ కేబినెట్ సమావేశం నిర్వహించారు. - మిగతా2లో

హెచ్‌సీయూ ఏఎస్ఏ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

2





దేశంలోనే అతిపెద్ద ఇండస్ట్రీయల్ ఎక్స్‌పోగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026

దేశంలోనే అతిపెద్ద ఇండస్ట్రీయల్ ఎక్స్‌పోగా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని సీఎస్ సంజయ్ జాజు స్పష్టం చేశారు. డిసెంబరు 7,8,9 తేదీల్లో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ఈ సమ్మిట్ జరుగుతుందని వెల్లడించారు. - మిగతా2లో

మంత్రి సీతక్కకు శివరాజ్ సింగ్ చౌహాన్ లేఖ

వి.బి-జీ రామ్ జీ అమల్లో తెలంగాణ ప్రభుత్వ కృషిని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసించారు. రాష్ట్రం లోని దాదాపు అన్ని గ్రామ పంచాయతీల్లో పనులు ప్రారంభించడంపై అభినందించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, - మిగతా2లో



ఆర్ఆర్ ట్యాక్స్ పై కేటీఆర్ మరోసారి విమర్శలు

బిల్డర్లు, డెవలపర్లకు విషయం తెలుసన్న కేటీఆర్
విమర్శలు చేస్తున్న కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న
బీజేపీ-కాంగ్రెస్ మధ్య అవగాహన ఉందని ఆరోపణ


2

గ్లోబల్ సమ్మిట్‌కు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేయాలి

గ్లోబల్ సమ్మిట్‌కు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతి ప్రతినిధికి ఒక లైజనింగ్ అధికారిని నియమించాలని దిశానిర్దేశం చేశారు. గురువారం తెలంగాణ కేబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రుల, అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. గ్లోబల్ సమ్మిట్‌కు వచ్చే అతిథులు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న వెంటనే ప్రతినిధుల రిజిస్ట్రేషన్, పాసుల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

టూరిజానికి మరింత సమ ప్రాధాన్యం ఇవ్వాలి..

గ్లోబల్ సమ్మిట్‌కు ముందే పూర్తి సమాచారాన్ని ప్రతినిధులకు అందజేయాలని సీఎం సూచించారు. ప్రతి విభాగానికి ప్రత్యేక అధికారి, సెక్యూరిటీ అధికారిని నియమించాలని మార్గనిర్దేశం చేశారు. టూరిజానికి మరింత సమ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో ఉన్న ప్రముఖ టూరిస్ట్ స్పాట్‌లను గ్లోబల్ సమ్మిట్‌లో ప్రదర్శించాలని నిర్దేశించారు. వాతావరణ మార్పులపైన గ్లోబల్ సమ్మిట్‌లో ప్రత్యేకంగా చర్చించేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.

ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి..

నర్సరీ నుంచి ఆక్స్‌ఫర్డ్ వరకు తెలంగాణ ఎడ్యుకేషన్‌ను ప్రతిబింబించేలా గ్లోబల్ సమ్మిట్‌లో చర్చించాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబరు 15వ తేదీ వరకు సమ్మిట్ ఏర్పాట్లపై ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల భవనాలకు నిధులు

హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల కోసం 'ఆత్మగౌరవ భవనాల' నిర్మాణానికి రూ. 88.50 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) పత్రాలను అందజేశారు. అన్ని కులాల సామాజిక, సాంస్కృతిక, విద్యాభివృద్ధి లక్ష్యంగా ఈ భవనాల నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. గతంలో భూములు కేటాయించినప్పటికీ, కొన్ని పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిర్మాణాలు ముందుకు సాగలేదని గుర్తుచేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) సహకారంతో ఇప్పుడు ఆ అడ్డంకులన్నీ తొలగిపోయాయని చెప్పారు. స్థలాలను 'రెడీ-టు-కన్‌స్ట్రక్ట్' పద్ధతిలో లేఅవుట్లతో అభివృద్ధి చేశామని, ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసినందున కుల సంఘాలు తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. సంవత్సరంలోగా ఈ భవనాల నిర్మాణాలు పూర్తి చేసి బీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. నిర్మాణాలకు అవసరమైన అన్ని అనుమతులను ఇంజనీరింగ్ విభాగం, హెచ్ఎండీఏ సమన్వయంతో 'సింగిల్ విండో' విధానంలో జాప్యం లేకుండా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాల పురోగతిపై బీసీ సంక్షేమ శాఖ ప్రతినెలా సమీక్ష నిర్వహిస్తుందని తెలిపారు. బీసీ కుల సంఘాలకు కేటాయించిన ప్లాట్లను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ వస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. ఈ భూములు బలహీన వర్గాల ఆస్తులని, వాటిని ఏ ప్రభుత్వం వెనక్కి తీసుకోదని భరోసా ఇచ్చారు. కేటాయించిన నిధులతో నిర్ణీత సమయంలోగా భవనాలను పూర్తి చేయాల్సిన బాధ్యత ఆయా సంఘాలపై ఉందని, జాప్యం జరిగితే సంఘాల ప్రతినిధులనే జవాబుదారీ చేస్తామని హెచ్చరించారు. అన్ని బీసీ కుల సంఘాలు సమావేశాలు, జయంతులు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా హైదరాబాద్‌లో ఐదు ఎకరాల స్థలంలో ఒక సమగ్ర 'బీసీ భవన్' నిర్మించాలనే ప్రతిపాదనను కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రస్తావించారు.

హెచ్‌సీయూ ఏఎస్ఏ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- నవంబర్ 7న ఘనంగా అలుమ్ని మీట్ ...
- 33 ఏళ్ల అంబేద్కర్ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం ...
- జాతీయ స్థాయిలో ఏఎస్ఏ సమాఖ్య ఏర్పాటుకు కీలక చర్చలు ...

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఎస్ఏ) పూర్వ విద్యార్థుల సమ్మేళనం నవంబర్ 7న నిర్వహించనున్నట్లు కన్వీనర్ భవిత ఒక ప్రకటనలో తెలిపారు. మూడు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న ఏఎస్ఏ విద్యార్థి ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకోవడంతో పాటు, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో విద్యార్థి సంఘాల ఐక్యతకు బలమైన వేదికను ఏర్పాటు చేయడమే ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఇటీవల నిర్వహించిన సన్నాహక సమావేశంలో గత 33 ఏళ్లుగా ఏఎస్ఏలో వివిధ హోదాల్లో పనిచేసిన పూర్వ విద్యార్థులు, మాజీ నాయకులు, ప్రస్తుత విద్యార్థి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ చుక్కా నాగభూషణం, డాక్టర్ జి.వి. రత్నాకర్, డాక్టర్ డి. శేషుబాబు, డాక్టర్ ప్రవీణ్ ఎన్., డాక్టర్ బి. నాగేశ్వరరావు, డాక్టర్ తానికొండ దామోదరరావు, డాక్టర్ ఉల్లి ధనరాజ్, డాక్టర్ దొంత ప్రశాంత్ తదితర పూర్వ విద్యార్థులు, ప్రస్తుత ఏఎస్ఏ కార్యవర్గం తరపున కన్వీనర్ భవిత, అధ్యక్షుడు దయానిధి, కమల, మమత, కోశాధికారి తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రచన, అజయ్, సందీప్ తదితరులు పాల్గొని, సమ్మేళనం నిర్వహణ, ఏర్పాట్లు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

జాతీయ స్థాయిలో ఏఎస్ఏ సమాఖ్య ఏర్పాటు దిశగా అడుగులు

ఈ సమ్మేళనంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం జాతీయ స్థాయిలో అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్లను అనుసంధానించడం. హెచ్‌సీయూకే పరిమితం కాకుండా దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఏఎస్ఏ సంఘాలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకురావాలనే ప్రతిపాదనపై చర్చించనున్నారు .వివిధ విశ్వవిద్యాలయాల సంఘాల స్వయంప్రతిపత్తిని కాపాడుతూనే, జాతీయ స్థాయిలో సమన్వయం, ఐక్యత, ఉమ్మడి కార్యాచరణ కోసం స్వయంప్రతిపత్తి కలిగిన జాతీయ ఏఎస్ఏ సమాఖ్య (నేషనల్ ఏఎస్ఏ ఫెడరేషన్) ఏర్పాటు చేయాలనే ఆలోచనను ముందుకు తీసుకెళ్లనున్నారు. ఈ దిశగా పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థి నాయకుల అభిప్రాయాలను సమీకరించనున్నారు

ఉద్యమ వారసత్వం నుంచి భవిష్యత్ తరాలకు మార్గదర్శకం

33 ఏళ్ల ఏఎస్ఏ ప్రస్థానంలో వివిధ కాలాల్లో విద్యార్థి ఉద్యమాల్లో భాగస్వాములైన నాయకులు, కార్యకర్తలు, పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ఈ సమ్మేళనం ప్రత్యేకత. గత అనుభవాలను పంచుకోవడం, ఉద్యమ చరిత్రను నిక్షిప్తం చేయడం, ప్రస్తుత విద్యార్థులకు పూర్వ విద్యార్థుల అనుభవాలను మార్గదర్శకంగా అందించడం ఈ సమావేశం ద్వారా సాధ్యమవుతుందని నిర్వాహకులు భావిస్తున్నారు. అంబేద్కర్ భావజాలం, భారత రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం వంటి ఆశయాలను విద్యార్థుల్లో మరింత విస్తృతంగా ప్రచారం చేయడం, విద్యార్థి ఉద్యమాలను సంస్థాగతంగా బలోపేతం చేయడం కూడా సమ్మేళనం లక్ష్యాల్లో భాగంగా ఉన్నాయి. మూడు దశాబ్దాల ఉద్యమ అనుభవాన్ని సమీక్షించుకుంటూ, జాతీయ స్థాయిలో నూతన సమాఖ్య నిర్మాణానికి దిశానిర్దేశం చేసే వేదికగా నవంబర్ 7న జరగనున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిలవనుంది.

ఆర్ఆర్ ట్యాక్స్ పై కేటీఆర్ మరోసారి విమర్శలు

తెలంగాణ రాజకీయాల్లో 'ఆర్ఆర్ ట్యాక్స్' వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ అగ్రనేతలు ఆరోపణలు చేస్తున్నారే తప్ప చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ విమర్శలు చేయడం మినహా కేంద్రం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. తన ఎక్స్ పోస్టులో కేటీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో ఏ బిల్డర్‌ను, డెవలపర్‌ను అడిగినా 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్ల గురించి చెబుతారని పేర్కొన్నారు. చదరపు అడుగుకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజం కాదా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు కేంద్రంలోని బీజేపీ పెద్దలకు తెలియదా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ కలిసి 'ఆర్ఆర్ ట్యాక్స్' పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ప్రధాని మోదీ, అమిత్ షా ఆరోపిస్తున్నారని కేటీఆర్ అన్నారు. అలాంటప్పుడు ఆ వసూళ్లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు తరచూ వస్తున్న మోదీ, అమిత్ షాలు ఈ అంశంపై బహిరంగంగా విమర్శలు చేయడం తప్ప, తదుపరి చర్యలు తీసుకోవడం లేదని వ్యాఖ్యానించారు. ఆర్ఆర్ ట్యాక్స్ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై చర్యలకు ముందుకు రావడం లేదని విమర్శించారు. ఆరోపణలు చేయడం, రాజకీయంగా విమర్శలు గుప్పించడం తప్ప ఆ వసూళ్ల పై విచారణ జరిపించేందుకు బీజేపీ నేతలు చొరవ చూపడం లేదని అన్నారు. 'ఆర్ఆర్ ట్యాక్స్' అంశంపై ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేశారు. ఈ ఆరోపణలను తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఖండించింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఈ అంశం రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారింది.

మంత్రి సీతక్కకు శివరాజ్ సింగ్ చౌహాన్ లేఖ

రాష్ట్రంలోని దాదాపు అన్ని గ్రామ పంచాయతీల్లో పనులు ప్రారంభించడంపై అభినందించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం లేఖ రాశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణకు రూ.3,825.3 కోట్ల నిధులను కేటాయించినట్లు వెల్లడించారు.

రాష్ట్రంలో 1.83 కోట్ల పనిదినాలను కల్పించాం..

తెలంగాణ ప్రతిపాదించిన గృహ నిర్మాణ పథకంతో పాటు పలు పనులకు అనుమతి ఇచ్చినట్లు శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. వి.బి-జీ రామ్ జీ కింద ఇప్పటివరకు రాష్ట్రంలో 1.83 కోట్ల పనిదినాలను కల్పించినట్లు ప్రస్తావించారు. కేంద్రమంత్రి లేఖలో తెలంగాణ ప్రభుత్వ కృషిపై ప్రశంసలు కురిపించారు. గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పన, చట్ట నిబంధనల అమల్లో రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను కొనియాడారు. రాష్ట్రంలో పలు పనులను అమలు చేయడం, ప్రారంభించడం పై కేంద్రమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

అదనపు పనుల ప్రతిపాదనలకు ఆమోదం..

రాష్ట్ర ప్రభుత్వం సూచించిన అదనపు పనుల ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. వి.బి-జీ రామ్ జీ కింద అనుమతించిన పనుల జాబితా 375కు విస్తరిస్తామని తెలిపారు. గ్రామీణ ఉపాధి కల్పనలో తెలంగాణ సాధించిన పురోగతిని గుర్తించామని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.

దేశంలోనే అతిపెద్ద ఇండస్ట్రీయల్ ఎక్స్‌పోగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026

డిసెంబరు 7,8,9 తేదీల్లో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ఈ సమ్మిట్ జరుగుతుందని వెల్లడించారు. గురువారం సచివాలయంలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎస్ సంజయ్ జాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎస్ సంజయ్ జాజు దిశానిర్దేశం చేశారు.

పారిశ్రామిక దిగ్గజాలకు ఆహ్వానాలు..

గ్లోబల్ సమ్మిట్‌కు జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాలకు ఆహ్వానిస్తున్నట్లు సీఎస్ సంజయ్ జాజు తెలిపారు. ఇప్పటికే అనేక ప్రముఖ సంస్థలు భాగస్వామ్యానికి సంసిద్ధత వ్యక్తం చేశాయని వివరించారు. ఈ సమ్మిట్‌కు ఆశించిన దానికంటే బాగా స్పందన వచ్చిందని పేర్కొన్నారు. సమ్మిట్‌లో రక్షా ఎక్స్‌పో, ఇండస్ట్రీయల్ ఎక్స్‌పో, ఫార్మా--లైఫ్ సైన్సెస్ ఎక్స్‌పో జరుగుతాయని వివరించారు. ప్రత్యేక ఆకర్షణగా స్టార్టప్ పెవిలియన్, క్రియేషన్ కార్నర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

యువత, జెన్-జీ ఆవిష్కరణలకు ప్రత్యేక వేదిక..

యువత, జెన్-జీ ఆవిష్కరణలకు ప్రత్యేక వేదికను సిద్ధం చేస్తున్నట్లు సీఎస్ సంజయ్ జాజు వెల్లడించారు. తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్, ఎడ్యుకేషన్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏరోబాటిక్ఏ - ఎయిర్ షో కూడా ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే హైదరాబాద్, ఢిల్లీలో కర్టెన్ రైజర్ కార్యక్రమాలు పూర్తి అయ్యాయని వివరించారు. డెలిగేట్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని చెప్పారు. రైజింగ్ తెలంగాణ విజన్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సీఎస్ సంజయ్ జాజు పేర్కొన్నారు.

జార్జియా సెనేట్ స్థానాన్ని నిలబెట్టుకున్న జాన్ ఒసాఫ్

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీకి కీలక విజయాలు దక్కిన వేళ.. ఆ పార్టీ యువ నాయకుడు జాన్ ఒసాఫ్ పేరు ఒక్కసారిగా మార్మోగుతోంది. జార్జియా రాష్ట్రం నుంచి సెనేట్‌కు మరోసారి ఎన్నికైన ఆయన.. 2028 అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాట్ల తరఫున బరిలోకి దిగవచ్చనే చర్చ మొదలైంది. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాతో పోలికలు రావడం ఈ ఆసక్తిని మరింత పెంచుతోంది. 39 ఏళ్ల ఒసాఫ్ 2021లో తొలిసారి జార్జియా నుంచి సెనేటర్‌గా ఎన్నికయ్యారు. అప్పటికి ఆయన వయసు 33 ఏళ్లు మాత్రమే. స్వల్ప ఆధిక్యంతో గెలవడంతో రాజకీయ విశ్లేషకులు ఆయనను 'అనుకోకుండా సెనేటర్ అయిన వ్యక్తి'గా అభివర్ణించారు. ఐదేళ్ల తర్వాత ఇప్పుడు అదే రాష్ట్రంలో తిరిగి విజయం సాధించారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతు లభించిన జార్జియాలో ఒసాఫ్ గెలవడం విశేషం. రిపబ్లికన్ అభ్యర్థి మైక్ కాలిన్స్‌ను ఓడించి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఎన్నికల ప్రచారంలో ట్రంప్ పాలనపై ఒసాఫ్ తీవ్ర విమర్శలు చేశారు. అధ్యక్షుడు, ఆయన కుటుంబంపై అవినీతి ఆరోపణలు చేస్తూ.. ప్రభుత్వ విధానాలు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారాయని విమర్శించారు. ఎన్నికల ఫలితాల అనంతరం అట్లాంటాలో జరిగిన సభలోనూ ట్రంప్ పాలనపై ఘాటుగా స్పందించారు. అమెరికా ప్రజలు అవినీతి, అసమర్థతను తిరస్కరించారని వ్యాఖ్యానించారు. ఒసాఫ్ ప్రసంగ శైలి, ప్రజలను ఆకట్టుకునే తీరు, యువ నాయకుడిగా ఆయనకున్న ఇమేజ్ ఒబామాను గుర్తు చేస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒబామా కూడా ఎన్నికలకు ముందు ఒసాఫ్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఆయన తన రాజకీయ గురువు జాన్ లూయిస్ నుంచి ప్రజాసేవలోని విలువలు నేర్చుకున్నారని ప్రశంసించారు. అయితే, 2028లో అధ్యక్ష పదవికి పోటీ చేసే ఆలోచన లేదని ఒసాఫ్ గతంలో స్పష్టం చేశారు. సెనేట్ ఎన్నికల్లో గెలిస్తే పూర్తి ఆరేళ్ల పదవీకాలం కొనసాగిస్తానని కూడా చెప్పారు. అయినప్పటికీ తాజా విజయం తర్వాత ఆయన పేరుపై చర్చ ఊపందుకుంది. డెమోక్రాట్లలో భవిష్యత్తు నాయకుడిగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే అధ్యక్ష అభ్యర్థిత్వంపై ఆయన నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

హర్మూజ్ జలసంధిలో భారత నౌకల రాకపోకలకు ఇరాన్ అనుమతి

హర్మూజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జలమార్గం గుండా ప్రయాణించే భారత వాణిజ్య నౌకలకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేసింది. ఇరాన్ పార్లమెంటుకు చెందిన జాతీయ భద్రత, విదేశాంగ విధాన కమిటీ వైస్ ఛైర్మన్ హయత్ మొఘద్దమ్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. భారత్‌తో పాటు చైనా, ఇరాక్, ఖతార్ దేశాల వాణిజ్య నౌకల రాకపోకలపై హర్మూజ్ జలసంధిలో ఎలాంటి ఆంక్షలు ఉండవని హయత్ మొఘద్దమ్ స్పష్టం చేశారు. ఈ దేశాల నౌకలు యథేచ్ఛగా ప్రయాణించవచ్చని, అమెరికా సైతం వీటిని అడ్డుకోకపోవచ్చని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ నివేదికల ప్రకారం.. చైనాకు రాజకీయ కారణాలతో, భారత్‌కు ప్రధానంగా ఔషధాల దిగుమతిని సులభతరం చేసేందుకు ఈ వెసులుబాటు కల్పించినట్లు తెలుస్తోంది. అయితే, భారత్, చైనా దేశాల నౌకలు ఈ మార్గంలో ప్రయాణించేందుకు నిర్దేశిత ట్రాన్సిట్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు, ఖతార్ నౌకలకు మాత్రం ఎటువంటి రుసుము లేకుండానే అనుమతి కల్పించడం గమనార్హం. ప్రపంచ వాణిజ్యం, చమురు రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో చోటుచేసుకున్న ఈ పరిణామం ప్రస్తుతం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

సంపాదకీయం

యూపీఐ చార్జీలు అవివేక నిర్ణయం!



ఎలక్ట్రానిక్ లావాదేవీలపై రుసుము (ఎండీఆర్) విధించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి, చట్ట సవరణ చేసింది. రూ. 2,000 లోపు యూపీఐ లావాదేవీలు ఉచితమేనని, అంతకంటే ఎక్కువ మొత్తం ఉన్న లావాదేవీలపై వ్యాపారుల నుంచి 0.25 నుంచి 0.5శాతం వరకు రుసుము ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. వ్యాపారుల అభ్యర్థన మేరకు దీని అమలును వాయిదా వేసినప్పటికీ, దీపావళి అనంతరం మరో నోటిఫికేషన్ ద్వారా రుసుము వసూళ్లను ఆరంభించబోతున్నది. ఈ లావాదేవీల నిర్వప ాణకు ప్రభుత్వానికి అయ్యే ఖర్చు కంటే సమాజానికి చేకూరే ఆర్థిక ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నందున, యూపీఐని పూర్తిగా ఉచితంగానే కొనసాగించాలి.యూపీఐ చెల్లింపు నిబంధనలలో ఈ మార్పునకు ప్రభుత్వం పేర్కొన్న కారణం-- దానికి అయ్యే ఖర్చులు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్), డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ) గణాంకాల ప్రకారం భారతదేశ జీడీపీలో లాజిస్టిక్స్ ఖర్చు 2012--13లో 8.8 నుంచి 10శాతంగా ఉండగా, 2021--22 నాటికి అది 7.8 నుంచి 8.9శాతానికి తగ్గింది. నగదు రహిత లావాదేవీలు ఈ ఖర్చులను తగ్గించ డంలో కీలకపాత్ర పోషించాయి. ఫాస్టాగ్ రాకతో టోల్ గేట్ల వద్ద గంటల తరబడి నిలిచిపోయే వాహనాల సమయం, ఇంధనం భారీగా ఆదా అయ్యింది. డ్రైవర్లకు దారి ఖర్చులు, ఇంధనం--మరమ్మతుల కోసం తక్షణమే యూపీఐ ద్వారా నగదు బదిలీ జరగడం వల్ల రవాణాలో నగదు దొంగతనాలు తగ్గాయి. ఈ--కామర్స్ రంగంలో క్యాష్ ఆన్ డెలివరీ వల్ల రిటర్న్ రేట్లు, నగదు ప్రాసెసింగ్ ఖర్చులు ఎక్కువగా ఉండేవి. యూపీఐ చెల్లింపులు ఈ సైకిల్‌ను సెకన్లలోకి మార్చాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే రియల్--టైమ్ డిజిటల్ లావాదేవీల పరిమాణంలో దాదాపు 49శాతం వాటా భారతదేశ యూపీఐదే. లావాదేవీలను వేగవంతం చేసి, వ్యయాలను తగ్గించడంలో ఉచిత యూపీఐ కీలకపాత్ర పోషించింది. జీరో చార్జీలు, క్యూఆర్ కోడ్ సౌలభ్యం వల్ల వీధి వ్యాపారుల నుంచి పెద్ద షోరూమ్‌ల వరకు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలోకి వచ్చాయి. సాధారణ వినియోగదారులు నిత్యజీవితంలో చిల్లర సమస్యలు లేకుండా రూపాయి నుంచి వేల రూపాయల వరకు ఉచితంగా, నేరుగా బ్యాంకు ఖాతా నుంచి సురక్షితంగా చెల్లింపులు చేయగలుగుతున్నారు. బ్యాంకులు భౌతిక నగదు నిర్వహణ, ఏటీఎంలు, బ్రాంచ్ కౌంటర్లలో రద్దీ గణనీయంగా తగ్గింది.వీసా, మాస్టర్ కార్డ్ లాంటి బహుళజాతి సంస్థల నెట్‌వర్క్‌ల ద్వారా జరిగే లావాదేవీలపై భారీ మొత్తంలో రాయల్టీ, ప్రాసెసింగ్ ఫీజులు విదేశాలకు తరలిపోయేవి. ఎన్‌పీసీఐ ప్రవేశపెట్టిన దేశీయ యూపీఐ, రూపే వ్యవస్థల వల్ల వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం దేశంలోనే నిలిచిపోయింది. యూపీఐపై చార్జీలు విధిస్తే విదేశీ కార్డు కంపెనీలకు మళ్లీ మార్కెట్‌లోకి ప్రవేశించే అవకాశం దొరుకుతుంది. ప్రస్తుతం జీరో--ఎండీఆర్ విధానం భారత డిజిటల్ సార్వభౌమాధికారానికి రక్షణ కవచంగా పనిచేస్తోంది. యూపీఐ వ్యవస్థ నిర్వహణ కోసం 2026--27 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం కేటాయించింది కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే. యూపీఐ వల్ల బ్యాంకుల నిర్వహణ ఖర్చులు తగ్గి, లాభాలు పెరిగాయి. ఒకవేళ ప్రజలు మళ్లీ నగదు వినియోగానికి మొగ్గు చూపితే, కరెన్సీ నోట్ల ముద్రణకు, పాడైన నోట్ల నిర్వహణ వ్యయాలు రిజర్వ్ బ్యాంకు భరించాల్సి వస్తుంది. దీనివల్ల ఆర్బీఐ లాభాలు తగ్గి, కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేసే వార్షిక డివిడెండ్ గణనీయంగా తగ్గుతుంది. ఫలితంగా ప్రభుత్వ ఖజానాకే నేరుగా నష్టం వాటిల్లుతుంది. లావాదేవీల నిర్వహణ వ్యయం పెరిగితే చిన్న వ్యాపా రులు తీవ్రంగా నష్టపోతారు. ఇది దేశంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' (సులభతర వాణిజ్యం) ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది. ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్న రవాణా, లాజిస్టిక్స్ నిర్వహణ వ్యయాలు తిరిగి పెరిగే ప్రమాదం ఉంది. తయారీ, విక్రయ వ్యయాలు స్వల్పంగా పెరిగినా, అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తుల ధరల పోటీతత్వానికి స్వల్పంగానైనా నష్టం వాటిల్లుతుంది. 2025--26లో కరెన్సీ నోట్ల ముద్రణకే ఆర్బీఐ రూ.4,875 కోట్లు వెచ్చించింది. డిజిటల్ చెల్లింపుల వల్ల నోట్ల ముద్రణ, రవాణా, భద్రత వ్యయాలు భారీగా ఆదా అవుతు న్నాయి. వ్యాపారాలు వేగవంతం కావడం వల్ల పరోక్షంగా పన్నుల ఆదా యం పెరుగుతోంది. ప్రభుత్వ ఖజానా కోణంలో చూసినా యూపీఐపై రుసుములు విధించడం ఏ మాత్రం వివేకవంతమైన నిర్ణయం కాదు. భారత ఆర్థిక వ్యవస్థను క్రమంగా 'తక్కువ నగదు', తుదిగా 'నగదు రహిత' వ్యవస్థగా మార్చాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయానికి కూడా ఈ చర్య పూర్తిగా విరుద్ధం.

హైరిస్క్ గర్భిణులను ముందస్తుగా గుర్తించాలి







-తగిన వైద్య సేవలు అందించాలి.
- ప్రతి గర్భిణీని 12 వారాల్లోపు నమోదు చేయాలి.
-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర.

కామారెడ్డి, నవంబర్ 5 (తెహెల్కా న్యూస్)

జిల్లాలో మాతృ మరణాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి, వారికి అవసరమైన వైద్య సేవలు అందిం చాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ (ఎంసీహెచ్) డాక్టర్ సుధీర సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, నమోదు, సురక్షిత ప్రసవాలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఎంపీ హెచ్ఏ (మహిళా) సిబ్బందికి ఈ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర ప్రత్యేక ఆహ్వానితులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర మాట్లా డుతూ., వైద్యాధికారుల నుంచి పర్యవేక్షక సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణీని గర్భధారణ జరిగిన 12 వారాల్లోపు 100 శాతం నమోదు చేయాలని, ప్రతి గర్భిణీకి ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందించ డంతో పాటు కనీసం తొమ్మిది వైద్య పరీక్షలు నిర్వహి ంచాలని తెలిపారు. రక్తహీనత, గతంలో పలుమార్లు గర్భం దాల్చడం, గుండె సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, సికిల్ సెల్ రక్తహీనత తదితర సమస్యలు ఉన్న గర్భిణులను హైరిస్క్ గర్భిణు లుగా గుర్తించి, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రసవానికి ముందు గానే తగిన ప్రణాళిక రూపొందించి, అవసరమైన వైద్య సదుపా యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకో వాలని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి మాట్లాడుతూ జిల్లాలో ఒక్క మాతృ మరణం కూడా సంభవిం చకుండా వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఎంఎ హెచ్ఏ (మహిళా) సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయా లని కోరారు. హైరిస్క్ గర్భిణులను నిరంతరం పర్యవేక్షిస్తూ, సురక్షిత ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మాతృ మరణాలు లేని జిల్లాగా కామారెడ్డిని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయా లని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శిశు వైద్య నిపుణులు డాక్టర్ శిరీష, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సురేఖ, ఆర్మన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డాక్టర్ సంతోషి, డాక్టర్ శర్వాణి పాల్గొని పలు వైద్యప రమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఎంపీహెచ్ఏ (మహిళా) సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.
- వివిధ శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ సమీక్ష

కామారెడ్డి, నవంబర్ 5 (తెహెల్కా న్యూస్)

కామారెడ్డి జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడు తున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న పనుల పురోగ తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమ లులో జాప్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచి ంచారు. సమీక్ష సమావేశంలో విద్యాశాఖ, పంచా యతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, గృహ నిర్మాణ శాఖ, భూసేకరణ విభాగం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా వికసిత్ భారత్ -- గ్రామీణ ఉపాధి, చేయూత పింఛన్లు, గృహ నిర్మాణా లు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సరఫరా, భూసేకరణ తదితర అంశాలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థల అదన కలెక్టర్ ఎన్ వై గిరి, డిఇఓ మల్లికార్జున్, డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి, హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి, తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌సీఎస్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పాఠశాల ప్రారంభం

- కామారెడ్డి మున్సిపల్ పరిధిలో 35వ వార్డులో రూ.22 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల ప్రారంభం.
- విద్యాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల సహకారం అభినందనీయం: చైర్‌పర్సన్ ఉమారాణి.

కామారెడ్డి, నవంబరు 5 (తెహెల్కా న్యూస్)

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డులో సుమారు రూ.22 లక్షల వ్యయంతో ఎస్‌సీఎస్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిర్మించిన నూతన ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ప్రారంభించారు. శ్రీమతి భారతి ఎస్‌సీఎస్ ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ., ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహకారం అందించడం అభినందనీయమన్నారు. సుమారు రూ.22 లక్షలు వెచ్చించి విద్యార్థులకు మెరుగైన వసతులతో పాఠశాల భవనాన్ని నిర్మించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన శ్రీమతి





భారతి, ఎస్‌సీఎస్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

-విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే విద్యారంగం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. నూతన పాఠశాల భవనంతో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యన భ్యసించే అవకాశం కలుగుతుందని పేర్కొంటూ విద్యా ర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాసార్ల గోదావరి, కమిష నర్ పర్వతాలు, కౌన్సిలర్లు వినోద్, రాజు పాటిల్, మాధవి, టీపీఓ దేవరాజు, డీఈఓ మల్లికార్జున్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సౌదీలో కామారెడ్డి వాసి మృతి

- క్షిపణి దాడిలో గాయపడి చికిత్స పొందుతూ కన్నుమూత.. సైలానీ బాబా కాలనీలో విషాదం.
- రియాద్‌లో క్షిపణి దాడి ఘటనలో గాయపడిన సయీద్.
- కింగ్ ఫహద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి, భార్య, ముగ్గురు చిన్నారులకు తీరని శోకం.

కామారెడ్డి, నవంబరు 5 (తెహెల్కా న్యూస్)

ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వెళ్లిన కామారెడ్డి వాసి సయీద్ (36) అక్కడ జరిగిన క్షిపణి దాడి ఘటనలో గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషాద వార్తతో కామారెడ్డి పట్టణంలోని సైలానీ బాబా కాలనీలో విషాదఛాయలు అలుము కున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. సైలానీ బాబా కాలనీకి చెందిన సయీద్ ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఉంటున్నారు. ఇటీవల రియాద్ విమానాశ్రయం సమీపంలో చోటుచే సుకున్న క్షిపణి దాడి ఘటనలో ఆయన తీవ్రంగా గాయ పడ్డారు. దీంతో ఆయనను కింగ్ ఫహద్ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించారు. వైద్యులు మెరుగైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడే ందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. నవంబర్ 4వ తేదీ రాత్రి 11.25 గంటలకు సయీద్ మృతి చెందినట్లు ఆసుపత్రి అధికారులు భారత రాయబార కార్యాలయానికి సమాచారం అందిం చారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులకు ఈ విష యం తెలియడంతో తీవ్ర విషాదంలో మునిగి పోయారు. సయీద్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇద్దరు కుమార్తెల వయస్సు 11, 7 సంవత్సరాలు కాగా, కుమారుడికి ఏడాది మాత్రమే. చిన్న వయస్సులోనే కుటుంబ పెద్దను కోల్పోవడంతో భార్య, పిల్లల పరిస్థితి దయనీయంగా మారింది. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి దూరం కావడంతో సైలానీ బాబా కాలనీలో విషాద వాతావరణం నెలకొంది.



ప్రభాత్ నగర్ పార్కును కాపాడుకుంటాం

-మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా ప్రభాత్ నగర్ పార్కును సందర్శించిన - ఎమ్మెల్యే సుధీం ర్ రెడ్డి.

ఎల్బీనగర్,నవంబర్ 05,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 5:30 గంటలకు చైతన్యపురి డివిజన్ పరిధిలోని ప్రభాత్ నగర్ పార్కును ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా పార్కులో వాకింగ్ చేస్తున్న వాకర్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వాకర్స్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రభాత్ నగర్ పార్కులో ప్రతిరోజూ వాకింగ్ చేస్తున్నామని,వందలాది మంది స్థానికులు ఈ పార్కుపైనే ఆధారపడి ఉన్నారని తెలిపారు. అయితే పక్కనే నిర్మాణంలో ఉన్న టీమ్స్ హాస్పిటల్ యాజమాన్యం పార్కు వద్ద గేటు ఏర్పాటు చేయనున్నట్లు తెలియడంతో ఆందోళన వ్యక్తం చేశారు. గేటు ఏర్పాటు చేస్తే పార్కులో వాకింగ్ చేయడానికి సరిపడా స్థలం లేకుండా పోతుందని,ఇప్పటికే వినియోగంలో ఉన్న పార్కును రెండు భాగాలుగా విభజించడం సమంజసం కాదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్పందిస్తూ గతంలో ఇట్టి టీమ్స్ హాస్పిటల్ శంకుస్థాపన కార్యక్రమంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ని కలిసి ఇటు టీమ్స్ హాస్పిటల్ నందు పోలీస్ స్టేషన్, చిల్డ్రన్స్ పార్క్,వాటర్ ట్యాంక్,సబ్ స్టేషన్,తదితర కోసం స్థలం కేటాయించాలని కోరగా వారు వెంటనే స్పందించి దానికి సంబంధించిన జీ.వో.ఇవ్వడం జరిగింది. కానీ ప్రభుత్వం మారిపోయాక అట్టి జీ.ఓ.ను పక్కనపెట్టడం జరిగింది అని అన్నారు.ఏది ఏమైనా ఇట్టి పార్కు స్థలాన్ని వాకర్స్‌కు అందుబాటులో ఉంచేలా సంబంధిత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి గేటు ఏర్పాటు చేయకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే హామీపై వాకర్స్ హర్షం వ్యక్తం చేస్తూ సంతోషం తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి,తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి,త్రివేది,పవన్,జయశ్రీ,గట్టు శీను, రమణారెడ్డి ,కాలనీ అధ్యక్షులు బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీ.ఎం ఇంటి ముట్టడి నేపథ్యంలో తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్టులు

-ఉద్యమకారులకు న్యాయం ఎప్పుడు చేస్తారో ప్రభుత్వం స్పష్టమైన తేదీ, సమయం ప్రకటించాలి -- టియుఎఫ్ డిమాండ్

ఎల్బీనగర్,నవంబర్ 05,తెహెల్కా న్యూస్‌ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

కొన్ని తెలంగాణ ఉద్యమ సంఘాలు ముఖ్యమంత్రి ఇంటి ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, హయత్‌నగర్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్‌ను హయత్‌నగర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఎప్పుడు న్యాయం చేస్తుందో స్పష్టంగా ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో సంవత్సరాలు పోరాటం చేసిన అసలు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారు? వారి సమస్యలను ఎప్పుడు పరిష్కరిస్తారు? అనే విషయాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. కాలయాపన చేయకుండా ఉద్యమకారులకు న్యాయం చేసే తేదీతో పాటు సమయాన్ని కూడా ప్రభుత్వం ప్రకటించాలని, ఇచ్చిన హామీల అమలుకు నిర్దిష్ట కాల పరిమితి విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జోర్కరాము ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నౌసు ఇంద్ర తదితరులు పాల్గొని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



అర్ధరాత్రి నుంచి తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టులు చేస్తున్నా వారిని వెంటనే విడుదల చేయాలి తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి ఉగ్గే శ్రీనివాస్ పటేల్ డిమాండ్

తెహెల్కా న్యూస్ నవంబర్ 5

ఏ నిరసనలు లేవు ఏ పిలుపునివ్వకుండానే అర్ధరాత్రి నుంచి తెలంగాణ ఉద్యమకారులను మహిళలు అని కూడా చూడకుండా రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు చేసిన ఉద్యమకారులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి ఉగ్గే శ్రీనివాస్ పటేల్ డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను ఇంత దారుణంగా చూడడం సరైంది కాదని తెలంగాణ కోసం అహర్నిశలు కష్టపడి సర్వం కోల్పోయి సాధించుకున్న తెలంగాణలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన ఉద్యమకారులకు సరైన గుర్తింపు లేక ఉద్యోగాలు లేక నిరాశే మిగిలింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు అనేక హామీలను 250 గజాల స్థలాన్ని, ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని పింఛన్లు, పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ లు కూడా ఇస్తామని మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి మూడు సంవత్సరాలు అయిపోవస్తున్న ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయింది కేకే కమిటీ కాలయాపనతో ఉద్యమకారులను నిండా ముంచింది. ఏ ప్రభుత్వం ఏర్పడిన ఉద్యమకారులను చిన్నచూపు చూస్తూనే ఉంది. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారులు ఎవరు కూడా నిరుత్సాహ పడకూడదని కచ్చితంగా మీకోసం పోరాటం చేయడానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ మీ అందరికీ అండగా ఉంటుంది అని ప్రభుత్వం మెడలు వంచి అయినా సరే హామీలు నెరవేరేలా పోరాడుతామని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి ఉగ్గే శ్రీనివాస్ పటేల్



ప్రపంచంలోనే అతిపెద్ద పౌల్ట్రీ ఎక్స్‌పోకు హైదరాబాద్ వేదిక

-నవంబర్ 25 నుంచి 27 వరకు హైటెక్స్‌లో 18వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో - 550కి పైగా ప్రదర్శకులు - 120 దేశాల నుంచి 51 వేల మందికి పైగా పరిశ్రమ ప్రతినిధులు

హైదరాబాద్ తెహెల్కా న్యూస్ నవంబర్ 5 :

ప్రపంచంలోనే అతిపెద్ద పౌల్ట్రీ ప్రదర్శనల్లో ఒకటైన 18వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో-2026కు హైదరాబాద్ వేదిక కానుంది. నవంబర్ 25 నుంచి 27 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుంది. ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (IPEMA) ఆధ్వర్యంలో జరిగే ఈ ఎక్స్‌పోలో 120 దేశాల నుంచి 51 వేల మందికి పైగా నిపుణులు, వ్యాపారవేత్తలు పాల్గొననున్నారు. 550కి పైగా సంస్థలు తమ ఉత్పత్తులు, సాంకేతిక కతను ప్రదర్శించనున్నాయి. నవంబర్ 24న HICC-నోవోటెల్‌లో పౌల్ట్రీ నాలెడ్జ్ డే-2026 నిర్వహించనున్నారు. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, పంచాయతీరాజ్ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్.పీ. సింగ్ బఘేల్ ఈ కార్యక్రమాన్ని, ఎక్స్‌పోను ప్రారంభించనున్నారు. ఆధునిక సాంకేతిక కతకు ప్రాధాన్యం: నాలెడ్జ్ డేలో కోళ్ల ఆరోగ్యం, పోషకాహారం, దాణా నిర్వహణ, టీకా విధానాలు, ఆటోమేటెడ్ ఫార్మ్స్, AI, సుస్థిర ఉత్పత్తి విధానాలపై చర్చించనున్నారు. ఎక్స్‌పోలో హేచరీలు, దాణా యంత్రాలు, ఫార్మ్ ఆటోమేషన్, వెంటిలేషన్, వెటర్నరీ వైద్యం, గుడ్ల ప్రాసెసింగ్, వ్యర్థాల నిర్వహణ సాంకేతిక కత ప్రదర్శించనున్నారు. ఉపాధి అవకాశాలు: దేశంలో పౌల్ట్రీ రంగంపై 50-60 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. 2023-24లో భారత్ 142.77 బిలియన్ గుడ్ల ఉత్పత్తితో ప్రపంచంలో రెండో స్థానంలో నిలిచింది. IPEMA 20కి పైగా అంతరాజ్జీయ, 40 జాతీయ సంస్థలతో కలిసి పనిచేస్తోంది. గత ఏడాది 35 వేల చ.మీ. విస్తీర్ణంలో 500ం సంస్థలు, 51,251 మంది పాల్గొన్నారు. ఈసారి ఏడు హాళ్లలో 550ం సంస్థలు పాల్గొననున్నాయి. ఆత్మ నిర్భర్ భారత్, వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు దోహదపడుతుందని IPEMA అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బాయస్ తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుంది.



లింగాల ఘనపూర్ పోలీస్ స్టేషన్ కి కొత్తగా వచ్చిన ఎస్ఐ నీ మర్యాదపూర్వకంగా కలిసిన నాగారం సర్పంచ్ అనిల్

(జనగామ నవంబర్ 5 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా లింగాల గణపురం పోలీస్ స్టేషన్ కొత్తగా వచ్చిన ఎస్ఐ కిషోర్ నీ మర్యాద మర్యాదపూర్వకంగా కలిసిన నాగారం గ్రామ గోరిగే ఉప్పలమ్మా భిక్షపతి సూచన మేరకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గొరిగే అనిల్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకశీగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బోట్ల హరీష్ వార్డు సభ్యులు బోట్ల నరేష్ మాజీ సర్పంచ్ గోరిగే మదర్ మేకల మురళి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సోమరాజు, దశరథ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కౌడ ఆంజనేయులు బొట్ల స్వామి ఉలెంగుల సాయి కొలుపుల నాగరాజు సానికే సాయి సానికే వెంకటేష్ శాడా రమేష్ శాడా మనోజ్ దాసరి రాజు బోట్ల మహేష్ ఉప్పాల గణేష్ సానికే చంద్రయా మొటికే నగేష్ బిర్ స్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కందుల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నా రు.

భవిత ప్రత్యేక అవసరాల పాఠశా లను సందర్శించినజిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత.

తెహెల్కా న్యూస్ భువనగిరి 5-11-2026.

జిల్లా న్యాయసేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి కార్యదర్శి వి. మాధవి లత భువనగిరి లోని భవిత ప్రత్యేక అవసరాల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని మానసిక వికలాం గులైన బాల,బాలికల బాగోగుల ను పాఠశాల ప్రత్యేక ఉపాధ్యా యుడు రవీందర్ రెడ్డిని,తల్లి తండ్రులతో విచారించి వారికి కావాల్సిన న్యాయ సహాయం, సేవలపై తెలుసుకొని సంబంధిత అధికా రులకు తగిన చర్యలకై పంపిస్తామని పాఠశాలలో ఫిజి థెరపి సేవలు అందిస్తున్న గణేష్ ను బాలబాలికలు రికవరిఅయ్యే విధా నాన్ని పరిశీలించారు. బాల బాలికలకు మధ్యాహ్న భోజన వసతి సక్రమంగా అందించాలని, పాఠశాల హాజరు శాతం పెంచే లా చూడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో బాల,బాలికలు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు



శ్రీ లక్ష్మి చిల్డన్, ఆంకాలజిస్ట్ క్లినిక్ ప్రారంభం



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 5

వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధి కాలనీలో శ్రీలక్ష్మి చిల్డన్ మరియు ఆంకాలజిస్ట్ క్లినిక్ గురువారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభించబడినది ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ రమ్యవర్ధిని కమిటీ సభ్యులు పి సూర్యనారాయణ రాజు సమక్షంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కార్యదర్శి రాంచందర్‌రావు కమిటీ సభ్యులు జి ప్రసాద్ టైగర్ పురుషోత్తం లక్ష్మీనారాయణ మూర్తి వెంకటేశ్వరరావు జి.నర్సింగ్ రావు కిషోర్ భాస్కర్ శ్రీనివాస్ తదితరుల సమక్షంలో క్లినిక్ ప్రారంభోత్సవం చేశాం డాక్టర్లకు శాలువలతో సన్మానం చేసి అధ్యక్షులు జే పురంధర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ రమ్యవర్ధిని కాలనీవాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారికి తగిన చికిత్స చేయవలసిందిగా కోరుతూ అంచ చెంచాలు ఎదుగుతూ ఎంతో అభివృద్ధి లకు రావాలని మనసు పూర్తిగా డాక్టర్లను ఆశీర్వదించడం జరిగింది. అదేవిధంగా కమిటీ సభ్యులు సూర్యనారాయణ కి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులందరికీ కమిటీ సభ్యులకు పేరుపేరునా మీ సూర్యనారాయణ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నానమ్మ పరమప దించాగా పరామర్శించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు



తెహెల్కా న్యూస్ భువనగిరి 5-11-2026.

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నాన మ్మ చామల రంగనాయకమ్మ ఈ రోజు ఉదయం 6:00 గంటల కు పరమపదించారు. ఆమె పార్తివ దేహానికి శాలిగౌరా రం గ్రామం స్వగృహం లో బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్,పూలు వేసి నివాళులర్పి చారు. వారి అంతిమ సంస్కారాలు ఈ రోజు మధ్యాహ్నం వారి స్వగ్రామ మైన నల్గొండ జిల్లా,శాలిగౌరారం లో నిర్వహిం చబడతాయి. ఈ కార్యక్రమంలో నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మహ మ్మద్ అక్బర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులు గవ్వ శ్యామ్ సుందర్ రెడ్డి అక్రమ అరెస్ట్

ఎల్బీనగర్,నవంబర్ 05,తెహెల్కా న్యూస్‌ప్రతినిధి మురళీమోహన్ గౌడ్

తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభు త్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని. ఎంతో మంది ఉద్యమ కారులు నాడు తమ కుటుంబాలను సైతం వదిలి తెలంగాణ ఉద్యమంలో అప్పలు చేసి మరి కార్యక్రమాలు నిర్వహించారు. అటువంటి ఉద్యమ కారుల్లో చాలా మంది నేడు తెచ్చిన అప్పలు తీర్చలేక తమ కుటుంబాలను పోషించలేక ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఉద్యమ కారుల హమీని నెరవే ర్చాలని, ఉద్యమ కారుల ఆవేద నను ప్రభుత్వం ద్రుష్టికి తీసికొని వెల్లడం కోసం ఈ రోజు తెలంగాణ ఉద్యమ కారుల సంఘము దర్నా కార్యక్ర మానికి పిలుపు ఇవ్వడం తో ఉద్యమ కారులు గవ్వ శ్యామ్ సుందర్ రెడ్డి ని ఉదయమే పోలీసులు హౌస్ అరెస్టు చేసి నాగోల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ అక్రమ అరెస్టు ను కండిస్తు నాగోల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,గుమ్మడి వెంకట్ రెడ్డి, కొత్తపల్లి లింగరాజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు గవ్వ శ్యామ్ సుందర్ రెడ్డిని నాగోల్ పోలీస్టేషన్ కి వెల్లి కలసి తమ మద్దతు తెలిపారు.

ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులతో ఉమా మహేశ్వర కాలనీకి వచ్చే ఇబ్బంది ఏమి లేదు

మా మహేశ్వర కాలనీ వాసులకు మేము అండగా ఉంటాం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ : నవంబర్ 05 :తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ సీఎంసీ కొంపల్లి సర్కిల్ పరిధి ఉమామహేశ్వర కాలనీ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులలో హైడ్రా చేపడుతున్న చర్యల్లో భాగంగా ఉమా మహేశ్వర కాలనీ పరిస్థితిపై వస్తున్న పుకార్లను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం కాలనీ వాసులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫాక్స్ సాగ ర్ సుందరీకరణ పనులతో ఉమా మహేశ్వర కాలనీకి వచ్చే ఇబ్బంది ఏమి లేదని, అనవసరంగా కాలనీ వాసులు భయాందోళనకు గురి కావొద్దన్నారు. ఉమా మహేశ్వర కాలనీ వాసులకు మేము అందు బాటులో ఉండి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్ర మంలో



మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యా దవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు రియాజుద్దీన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



బంగారం ధరలు



manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,46,020	10gms
22 kt	₹	1,33,850	10gms
SILVER	₹	1,93,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,యెల్లంల సంజీవరెడ్డిని మర్యాదపూర్వకం గా కలిసి వినతిపత్రం అందించిన అమ్మనబోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

తెహెల్కా న్యూస్‌భువనగిరి 5-11-2026.

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్యని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీ వరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అమ్మనబోల్,అభిద్ నగర్ చందేపల్లి గ్రామాల మధ్య లింక్ రోడ్డుల మంజూరి గురించి ఎమ్మె ల్యేకి వినతిపత్రం అందించిన అమ్మన బోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. అమ్మనబోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకం గా కలిసి అమ్మనబోల్ గ్రామం నుండి ఆభిద్ నగర్ గ్రామానికి లింక్ రోడ్డు,అమ్మనబోల్ నుంచి చందేపల్లి గ్రామ వరకు లింక్ రోడ్డుల మంజూరి గురుంచి వినతిపత్రం అందించిన అమ్మన బోల్ అభిద్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో అమ్మనబోల్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షు లు క్యాసాగళ్ల మల్లేష్,ఆభిద్ న గర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సంగు సంతోష్ రెడ్డి మరియు అమ్మనబోల్ అభిద్ న గర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకు లు శిలా బాలకృష్ణ,లోట్ల విఠల్ రెడ్డి,సామ రాంరెడ్డి,నల్లమాస విశ్వనాథం గౌడ్,బీసా నరహరి ఈరగని పాండు,సంపాంగి వెంక టేష్ యూత్ కాంగ్రెస్ నాయకు లు సింగనబోయిన ప్రవీణ్, తది తరులు పాల్గొన్నారు.



నవంబర్ 13న ప్రభుత్వ పాఠశాల భూ పరిరక్షణకు భారీ ర్యాలీ..జేఏసీ

కుత్బుల్లాపూర్ : నవంబర్ 05 : తెహెల్కా న్యూస్



కుత్బుల్లాపూర్ ప్రగతి నగర్ జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భూ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి పాఠశాల భూమి పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా 2026 నవంబర్ 13వ తేదీ శు క్రవారం మధ్యాహ్నం 2 గంటలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో భారీ స్కూల్ పరిరక్షణ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాల స్థలాన్ని శాశ్వతంగా ప్రభుత్వ ఆధీనంలో పరిరక్షిం చాలని, ఆక్రమణ ఆరోపణలపై విచారణ జరిపించాలని, పాఠశాలకు అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయులను కల్పిం చాలని డిమాండ్ చేశారు. పాఠశాల భూమిని కాపాడుకుందాం విద్యార్థుల భవిష్యత్తును రక్షించుకుందాం అనే నినాదంతో జరిగే ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు ఆకుల సతీష్, వెంకటరామయ్య, మేడా శ్రీనివాస్, మల్యాల రమణి, మురళి, తులసిదాస్, లోకంనాథం, ఎల్లస్వామి, విద్యార్థులు, తల్లిద ండ్రులు పాల్గొన్నారు.

విజయ ఫంక్షన్ హాల్ లో జరగబోయే మేధావుల సదస్సు

(జనగామ నవంబర్ 5 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



జనగామ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని ప్రముఖ డాక్టర్ అశోక్ కుమార్ ప్రముఖ విద్యాసంస్థల యాజమాన్యాలను మేధావులను ఇన్వైట్ చేయడం జరిగింది, బిజెపి రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్ ముఖ్య పాత్ర పోషించి పట్టణంలోని ప్రముఖు లను ఆహ్వానించడం జరిగింది సర్ కి సంబంధించి కాంగ్రెస్ పార్టీ చూపిస్తున్న అపోహలకు సమాధానంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించి మేధావులకు డ అశోక్ కుమార్ లాయర్లకు ట్టీచర్లకు క్లుప్తంగా తెలియజే యడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి డాక్టర్ సెల్ జిల్లా కన్వీ నర్ డాక్టర్ శశిధర్, దూసరి శివకృష్ణ , జంగా నరసింహారెడ్డి , తుడుముల అనిల్ మొదలగువారు కలిసి విజయ ఫంక్షన్ హాల్ లో జరిగే కార్యక్రమా నికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు

150 పదాలు – తెలుగు – FINAL

-ఔషధ నియంత్రణపై అవగాహన సమావేశం

హైదరాబాద్ తెహెల్కా న్యూస్ నవంబర్ 5 :



డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ ఆధ్వర్యంలో నవంబర్ 5న కెమిస్ట్ భవన్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఏరియా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. అజయ్ గారు తెలంగాణ చాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ (టిసిసిడి) సభ్యులకు మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రతి మెడికల్ స్టోర్‌లో అర్హత కలిగిన ఫార్మసిస్ట్ వ్యాపార వేళల్లో తప్పనిసరిగా ఉండాలని, షెడ్యూల్ H & H1 మందుల విక్రయంలో అప్రమత్తంగా ఉండాలని, చెల్లుబాటు అయ్యే ప్రిస్క్రిప్షన్ తీసుకొని రికార్డులు నిర్వహించాలని, బిల్లు నంబర్, తేదీ ప్రిస్క్రిప్షన్‌పై రాయడం ద్వారా దుర్వినియోగం అరికట్టాలని, H1 జాబితాను ప్రముఖంగా ప్రదర్శి ంచాలని, అనుమానం ఉంటే డాక్టర్‌తో ధృవీకరించాలని సూచించారు. 116 మంది రిటైల్, హోల్‌సేల్ కెమిస్ట్‌లు పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకున్నారు. టిసిసిడి అధ్యక్షుడు డా. ఫీసులాల్ జైన్, ప్రధాన కార్యదర్శి సంజయ్ మోదీ, కోశాధికారి ఆనంద్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

పబ్లిక్ హెల్త్ కార్మికులకుసబ్బులు నూనె

-చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీ వాణి రవికుమార్ చేతుల మీదు గా పంపిణీ



తెహెల్కా న్యూస్‌భువనగిరి 5-11-2026.

భువనగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్స రానికి గాను పారిశుద్య విభాగంలో పనిచేస్తున్న ప్రతి కా ర్మికునికి పంపిణీ చేయవలసిన సబ్బులు,నూనె పంపిణీ కార్యక్ర మం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొ ని,పబ్లిక్ హెల్త్ కార్మికులకు క్రింది విధంగా వస్తువులను పంపిణీ చేశారు. పారాచూట్ కొబ్బరి నూనె 6, సర్ఫ్ ఎక్సెల్ బట్టల సబ్బులు 12 సంతూర్ బాడీ సబ్బులు 12, ఈ సందర్భంగా చైర్మన్ మాట్లా డుతూ. పట్టణ పరిశుభ్రత కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్న పారి శుద్ధ్య కార్మికుల సేవలు అమూ ల్యమైనవని,వారి ఆరోగ్యం,సం క్షేమం కోసం పురపాలక సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రతిరోజూ చెత్త,ము రుగుతో పనిచేసే కార్మికులకు ఈ సబ్బులు,నూనె ఎంతో అవసర మని,వాటిని సద్వినియోగం చే సుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్ ఖ.చంద్ర ప్రకాష్ రెడ్డి,కౌన్సిలర్లు తాహెరా బాబ్లు మజర్ పాషా,పోలిశెట్టి అనిల్ కుమార్,పాశం అమర్ నా థ్,పచ్చల జగన్ మోహన్,బర్రె సంఘవి కరుణాకర్,మున్సిపల్ ఇంజనీర్,శానిటరీ ఇన్ స్పెక్టర్, జవాన్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వ అండ

-కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తరుపున రూ.5 లక్షల ఆర్థిక సహాయం

-ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు మంజూరు -

- భార్యకు ప్రభుత్వ ఉద్యోగం

-రాజకీయాలకు అతీతంగా ఉద్యమకారులకు గుర్తింపు వారి కుటుంబాలకు ప్రభుత్వ భరోసా

(జనగామ నవంబర్ 5 తెహెల్కా న్యూస్‌ప్రతినిధి సాగర్)



జనగామ జిల్లా బచ్చన్నపేట, మండలం కొన్నె గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు స్వర్గీయ వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం , ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ , ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్యే మందుల సామేల్ , డీసీసీ అధ్యక్షు రాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ ,్ణూ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ , చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కొన్నె గ్రామంలోని వేముల లక్ష్మణ్ గౌడ్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవి ధంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ప్రొసీడింగ్ పత్రాలను అందించారు. అంతేకాకుండా వేముల లక్ష్మణ్ గౌడ్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తూ ప్రభుత్వం అండగా నిలిచింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సేవలు, త్యాగా లను రాజకీయ పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి, వారికి తగిన , గుర్తింపు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యమకారులు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వారు చేసిన పోరాటాన్ని ప్రభుత్వం గౌరవిస్తోందని తెలిపారు. వారి కుటుంబాల

త్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ అమరవీరులు, ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని నాయకులు పేర్కొ న్నారు. ఉద్యమకారుల కుటుంబాల సమస్యల పట్ల స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, ఉద్యమకారుల త్యాగాల పట్ల తగిన ప్రాధా న్యత ఇవ్వకుండా, స్వార్థ రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, అందువల్లే ఉద్యమకారుల కుటుంబాల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని వారు సంక్షేమం, భద్రత, భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభు విమర్శించారు.

యూసుఫ్‌గూడలో ఘనంగా 'శ్రీ పూజా స్టోర్స్' మూడో శాఖ ప్రారంభం

-ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

హైదరాబాద్, నవంబర్ 5 తెహెల్కా న్యూస్:



యూసుఫ్‌గూడ మెట్రో స్టేషన్ సమీపంలో 'శ్రీ పూజా స్టోర్స్ బై పూజా హబ్' మూడో శాఖను గురువారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్, వి. శ్రీశైలం యాదవ్, వి. వెంకట్ యాదవ్ హాజరై ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకులు యూగేం దర్, సతీష్ కుమార్ శ్రీరంగం మాట్లాడుతూ నాణ్యమైన పూజా సామగ్రిని సరసమైన ధరలకు అందించడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే రెండు శాఖలకు ఆదరణ లభించి ందని, మూడో శాఖ యూసుఫ్‌గూడలో ప్రారంభించామని అన్నారు. బేగంబజార్ కంటే తక్కువ ధరలకు అన్ని రకాల పూజా సామగ్రి అందిస్తున్నామని, ముఖ్యంగా అయ్యప్ప స్వాములకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నామని తెలిపారు. భక్తులకు అవసరమైన వస్తువులన్నీ ఒకే చోట అందుబాటు ధరల్లో అందించేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రజలు నూతన శాఖను సందర్శించి తగ్గింపు ధరలతో కొనుగోలు చేయాలని కోరారు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

హైదరాబాద్ చౌరస్తా నుండి నల్గొండ చౌరస్తా వరకు డ్రైనేజి లో డీసిల్టింగ్ పనులు వెంటనే చేపట్టాలి

-కౌన్సిలర్ జాలిగం విగ్నేష్.

తెహెల్కా న్యూస్‌భువనగిరి 5-11-2026.



పట్టణంలో హైదరాబాద్ చౌరస్తా నుండి నల్గొండ చౌరస్తా వరకు గల ప్రధాన డ్రైనేజిలో పేరుకు పోయిన మట్టి,చెత్తను వెంటనే తొలగించాలని 22వ వార్డు కౌన్సి లర్ జాలిగం విగ్నేష్ మున్సిపల్ కమిషనర్ ని కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఈ డ్రైన్ 9, 22, 23, 24,25,26 లను మొత్తం 6 వార్డు ల పరిధిలోకి వస్తుందని,ఎన్నో సంవ త్సరాల నుండి ఈ డ్రైన్లలో డీసిల్టింగ్ పనులు జరగలేదని తెలిపారు. డ్రైన్లలో విపరీతంగా మట్టి,చెత్త పేరుకుపోవడం వలన మురుగు నీరు సరిగ్గా ప్రవహించ డం లేదని,చుట్టుపక్కల ప్రాంత మంతా దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల బెడద ఎక్కువై,అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని,ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మ్యాన్ పవర్ తో వెం టనే డీసిల్టింగ్ పనులు చేపట్టి, పేరుకుపోయిన మట్టిని పూర్తిగా తొలగించాలని ఆయన కోరారు. ప్రజల ఆరోగ్యం కోసం ఈ సమ స్యను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ కి వినతిపత్రం సమ ర్పించినట్లు తెలిపారు.

8 సీతానగర్ లో కరంట్ స్తంభాలు నాటించిన కౌన్సిలర్ తహెరా బబ్లు

తెహెల్కా న్యూస్‌భువనగిరి 5-11-2026.



ఎనిమిదోవ వార్డ్ సీతానగర్ లోని కొత్త కాలనీలో కరంట్ స్తంభాలు నాటడం లైన్ గుంజడం జరిగింది గత ఎన్నో సంవత్సరాల నుంచి చీకటిగాఉన్న ప్రాంతశీలోవెలుగు నింపాలనే ఉద్దేశంతో శాసనస భ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం గతంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినటు వంటి సమస్యలు ఎమ్మెల్యే స్పం దించి అధికరణ ఆదేశాలు ఇవ్వ డం జరిగింది.స్థానిక కౌన్సిలర్ సూచన మేరకు వేగవంతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా లని ఇచ్చిన మాట నిలబెట్టుకో వాలని ప్రజలకు సుఖ సంతోషా లతో గడపాలని ఉద్దేశంతో ఆ ప్రాంతం అభివృద్ధి చెందే విధంగా సహాయ శక్తుల కృషి చేయాలని ఏ సహాయం కోరిన స్పందిస్తూ వార్డును ఆదర్శ వాడుగా తీర్చేది సంకల్పంతో ప్రజల సహకారంతో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్ల సహకారాలతో అభివృ ద్ధి వేగాంతం చేయాలని ఉద్దేశం తో ఆదర్శ అవార్డుగా తీర్చి దిద్ది లనై సంకల్పం మీ అందరి సహ కారంతో వార్డు ప్రథమ స్థానంలో ఉండాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమం లొ వార్డు ప్రజలు నీలం నారాయణ,కూర నగేందర్ పాషా భాయ్,బురాన్ భాయ్ మహిళాలు వార్డు కాలోని వాసు లు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ ఆకాంక్ష యాదవ్



తెహెల్కా న్యూస్‌భువనగిరి 5-11-2026.

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ మోటకొండూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని వివిధ రికార్డులు,రిజిస్టర్లు, కేసుల వివరాలు పోలీస్ శాఖలో ని వివిధ విభాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగ తి,పోలీస్ స్టేషన్ నిర్వహణ, సి బ్బంది విధుల నిర్వహణపై సమీ క్షించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బం దితో మాట్లాడి వారి విధులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవ లు అందించడంతో పాటు,సాంకే తిక పరిజ్ఞానాన్ని వినియో గించు కుంటూ నేరాల నియంత్రణకు సమర్థవంతంగా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.శాంతిభద్రతలపరిరక్షణలో నిరం తరం అప్రమ త్తంగా ఉంటూ ప్రజ లకు అందుబాటులో ఉండాలని ఎస్పీ సిబ్బందికి ఆదేశించారు. ఈ తనిఖీలొ మోటకొండూర్ ఎస్ఎచ్ఓ బి. కుమారస్వామి, ఏఎస్ఐ ప్రకాష్ ఇతర పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

గౌడ కుల సంఘానికి స్థలం కేటాయిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ కాపీ అందజేత



ఎల్బీనగర్,నవంబర్ 05,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

గౌడ కుల సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తూ జారీ చేసిన జీఓ (జీవో) ఉత్తర్వుల ప్రతులను ఈరోజు గౌడ కుల సంఘం నాయకులకు అందజేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, సీనియర్ నాయకులు వి.ఎచ్.హనుమంతరావు.ఈ సందర్భంగా గౌడ కుల సంఘం నాయకులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్, గోపా అధ్యక్షులు బండి సాయన్న, గీత కార్మిక సంఘం సొసైటీ చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్, వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్, హిమాయత్ నగర్ కార్పొరేటర్ రామన్ గౌడ్, ఎల్.బి.నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, గౌడ సంఘం నాయకులు రామ్ మోహన్ గౌడ్,వేములయ్య గౌడ్, పీసీసీ జనరల్ సెక్రటరీ సత్యం గౌడ్,సిటీ గౌడ సంఘం అధ్యక్షుడు దేవేందర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు శ్రవణ్ కుమార్ గౌడ్, సుదర్శన్ గౌడ్ మరియు తదితర గౌడ ప్రముఖులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ జన సంకల్ప యాత్ర విజయోత్సవ అభినందన సభలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 5



జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ తరలింపుకై మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు గఈటల రాజేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన “జవహర్ నగర్ జన సంకల్ప యాత్ర” విజయవంతంగా ముగిసిన సందర్భంగా, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నిర్వహించిన అభినందన సభ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజ కవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమానికి హాజరై, జన సంకల్ప యాత్ర విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం ప్రజల పక్షాన చేపట్టిన ఈ మహా పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉచితంగా ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ

-పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి మజ్లిస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

-నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్

కోరుట్ల, నవంబర్,05,తెహెల్కా న్యూస్:



పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి మజ్లిస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎంఐఎం) పార్టీ అధ్య క్షులు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు గురువారం కోరుట్ల పట్టణంలోని గడిగుడ్డు ఏ జె ఎం ఫంక్షన్ హాల్‌లో సాలారే మిల్లత్, మాజీ ఎంపీ దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ పేరుతో రూపొందించిన ఆల్ ఇన్ వన్ 2026 గైడ్లను పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ విద్యార్థులకు పుస్తకాలను అందజే శారు. అదేవిధంగా 8, 9, 10వ తరగతుల్లో చదువు తున్న విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో మజ్లిస్ పార్టీ గత 26 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఆల్ ఇన్ వన్ గైడ్లను అందజేస్తోందన్నారు. విద్యార్థులు ముఖ్యంగా బాలబా లికలు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేసుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు విద్యార్థుల జీవితంలో కీలకమైనవని, వాటిలో మంచి ఫలితాలు సాధించేందుకు సాలారే మిల్లత్ గైడ్లు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. తెలం గాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ముస్లింల విద్యాభివృద్ధికి, ఉర్దూ భాష పరిరక్షణకు, ఉర్దూ మీడియం పాఠశా లల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తోందన్నారు. పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ, శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. దారుస్సలాంలో ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం కోరుట్ల పట్టణంలో ముస్లింల షాదీఖానా నిర్మాణం పూర్తికాకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ముస్లింలకు ఎంతో అవసరమైన షాదీఖానా నిర్మాణం విషయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వ కుంట్ల సంజయ్ తగిన శ్రద్ధ చూపడం లేదని విమర్శి ంచారు. ఎన్నికల సమయంలో మాత్రమే ముస్లింలు గుర్తుకు వస్తారని, వారి ఓట్లతో గెలిచిన తర్వాత సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలో ఉన్నప్పటికీ, కోరుట్లలో నిర్మాణంలో ఉన్న షాదీఖానా అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయి ంచకపోవడం విచారకరమని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావు ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు. కోరుట్లలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి కూడా ఆశించిన స్థాయిలో లేదని, వైద్యులు అందుబాటులో లేకపోవడం, సమయానికి వైద్య సేవలు అందక పోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నా రని పేర్కొన్నారు. ముస్లిమ్ షాదీఖానా నిర్మాణం, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలు కొను గోలు చేయడంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైతే జగి త్యాల జిల్లా ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, కోరుట్ల పట్టణ అధ్యక్షులు, పార్టీ కార్యవర్గ సభ్యుల దృష్టికి తీసుకుం రావాలని సూచించారు. విద్యార్థుల అవసరాలను పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకెళ్లి మజ్లిస్ పార్టీ తరఫున సహాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పేద విద్యార్థుల విద్యకు అవసరమైన ఖర్చులను భరించేందుకు కూడా పార్టీ సిద్ధంగా ఉందని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సహాయ సహ కారాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో కరీంనగర్ జిల్లా పెద్దపెల్లి జిల్లా ఎంఐఎం అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జగిత్యాల జిల్లా ఎంఐఎం అధ్యక్షులు లియాఖాత్ అలీ మొహసిన్, కోరుట్ల మజ్లిస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ వాజిద్, కోశాధికారి ముజాహిద్, కోరుట్ల ఎంఐఎం పార్టీ ఐకాన్ అబ్దుల్ రహీం, హఫీజ్ ఖురేషి, కలీం, సల్మాన్, హాజీ, ఇసాక్, సమీర్, హమీద్, నాహిద్, పార్టీ కార్యవర్గ సభ్యులు, పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం ఎమ్మార్పీ కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారా? వెంటనే ఈ నంబర్‌కు ఫిర్యాదు చేయండి

-టోల్ ఫ్రీ 1800 425 6605 । వాట్సాప్ 80196 63344

(జనగామ నవంబర్ 5 తెహెల్కా న్యూస్‌ప్రతిదీ సాగర్)



జనగామ జిల్లాలో బియ్యం అమ్మకాలపై రాష్ట్ర ప్రభుత్వం మరియు పౌరసరఫరాల శాఖ తీవ్ర నిఘా ఉంచింది. నిర్ణయించిన గరిష్ట రిటైల్ ధరల (వీ్రా) కంటే ఎక్కువ ధరకు బియ్యం విక్రయించినా, దుకాణా ల్లో ధరల పట్టికను ప్రదర్శించకపోయినా, కొనుగోలు దారులకు బిల్లు ఇవ్వకపోయినా వ్యాపారులపై ఎసెన్షి యల్ కమోడిటీస్ యాక్ట్ మరియు పీడీఎస్ కంట్రోల్ ఆర్డర్ 2016 ప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని, అంతేకాకుండా లైసెన్స్‌లు కూడా రద్దు చేస్తామని జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును స్వీకరించి చర్యలు తీసుకునేందుకు జనగామ కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూమ్ ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుంచి రాత్రి 8:00 గంటల వరకు పనిచేస్తుందని అధికారులు తెలిపారు. వ్యాపారస్తులు మరియు చౌక ధరల దుకాణాల వారు తమ దుకాణాల్లో టోల్ ఫ్రీ నంబర్ 1800 425 6605 మరియు వాట్సాప్ నంబర్ 80196 63344 లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఏవైనా ఫిర్యాదులు వస్తే 24 గంటలలోపు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుని, ఆ సమాచారాన్ని ఫిర్యాదుదారునికి అందజేస్తామని స్పష్టం చేశారు. ప్రజలందరూ ప్రతి కొనుగోలుకూ తప్పనిసరిగా బిల్లు అడిగి తీసుకొని భద్రపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్ణయించిన బియ్యం ధరల వివరాలు చూస్తే, 26 కేజీల బీపీటీ / కేఎన్ఎం బ్యాగ్ ధర రూ. 1,716 (కిలో రూ. 66), ఆర్ఎన్ఆర్ / తెలంగాణ సోనా బ్యాగ్ ధర రూ. 1,924 (కిలో రూ. 74), అలాగే హెచ్ఎంటీ / జేఎస్ఆర్ బ్యాగ్ ధర రూ. 2,054 (కిలో రూ. 79) గా ఖరారు చేశారు. ఈ ధరల కంటే ఒక్క రూపాయ ఎక్కువ వసూలు చేసినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అధికారులు తేల్చిచెప్పారు.

అలుపెరుగని పోరాటయోధుడు నల్ల నర్సింహులు

-వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యకులు చకిలం ఉపేందర్

తెహెల్కా న్యూస్ నవంబర్ 5

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో టైగర్ నల్లా నర్సింహులు అలుపెరుగని పోరాట యోధుడని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చకిలం ఉపేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం వరంగల్ హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ల అధ్వర్యంలో చకిలం ఉపేందర్ అధ్యక్షతన గురువారం జరిగిన తెలంగాణ టైగర్ నల్లా నర్సింహులు 33వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ తరం ప్రజలు వారి స్ఫూర్తిని పొంది ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్సా జనార్దన్ మాట్లాడుతూ నల్లా నర్సింహులు నిరంకుశ విస్నూరు దొరను, భూస్వామ్యుల ఆగడాలను ఎదిరించి ఎన్నో కేసులను ఎదుర్కొన్నారని, వారితో తనకు గల సహచర్యాన్ని అనుభవాలను పంచుకున్నారు. తొర్రూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వీర వెంకట రత్నం మాట్లాడుతూ నల్లా నర్సింహులు జీవిత చరిత్ర చదివి ప్రేరణ పొందానని నల్ల నర్సింహులు తీవ్ర నిర్బంధంలో కూడా తను నమ్మిన ఆశయాలకోసం పోరాడారని, తెలంగాణ పేద రైతులకోసం ఉరికొయ్యలను కూడా ఎదిరించి పోరాడిన చరిత్ర వారిదని, యువతరం తెలంగాణ పోరాట యోధులను మరువరాదని అన్నారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ నల్లా నరసింహులు భూమికోసం, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాడారని, ఆయన పోరాట స్ఫూర్తిని పొంది బహుజనుల హక్కుల కోసం ఐక్య పోరాటం చేయాలని అన్నారు. వరంగల్ బార్ మాజీ అధ్యక్షులు వలుస సుధీర్ మాట్లాడుతూ నల్ల నర్సింహులుకు అనాటి పాలకులు మూడుసార్లు



ఉరిశిక్ష విధించబడినప్పటికీ ఆయన ధైర్యం కోల్పోలేదని, న్యాయస్థానాల్లో సైతం ధైర్యంగా తన వాదనలు వినిపించారని ఆయన ధైర్యసాహసాలను చూసి పోలీసు అధికారులు సైతం ఆశ్చర్యపో యేవారని అంటూ ఆయన భార్య వజ్రమ్మ త్యాగం కూడా అనన్యమైనదని, నల్లా నరసింహులు భార్య వజ్రమ్మ కూడా పోరాట జీవితంలో అనేక కష్టాలను ఎదుర్కొన్నారని భర్త ఉద్యమంలో ఉన్న సమయంలో ఆమెను కూడా అరెస్టు చేసి జైలులో ఉంచారని, జైలులో ఉన్నప్పుడే ఆమె ఒక ఆడశిశువుకు జన్మనిచ్చినట్లు తెలియజేస్తూ పీడిత ప్రజల విముక్తి కోసం నల్లా నర్సింహులు తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత పోరాట యోధుడని అలాంటి మహానీయుల నుండి బహుజన సమాజం స్ఫూర్తి పొంది అసమానతలను ప్రశ్నించే చైతన్యాన్ని సాధించి ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ లు తమ హక్కులకోసం ఏకమై ఐక్య ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మరుగునపడిన నల్ల నర్సింహులు చరిత్రను భావితరాలకు అందించాలని తన వయసును లెక్కచేయకుండా అవిరామంగా కృషి చేస్తున్న సామాజిక వేత్త పెద్దలు దాసరి జనార్ధన్ ను వరంగల్ బార్ అధ్యక్షులు చకిలం ఉపేందర్ శాలువతో సత్కరించారు.ఈ సమావేశంలో ఇరు బార్ అసోసియేషన్ల కార్యదర్శులు ఆర్ నాగేంద్ర చారి, ఊరుగొండ నరేందర్, ఉపాధ్యక్షురాలు వి లలితకుమారి, రఘుపతి, సంయుక్త కార్యదర్శి ఆడెపు సునిల్, సీనియర్ న్యాయవాదులు దాసరి ప్రేమ్ సాగర్, సాయిని నరేందర్, చిల్లా రాజేంద్ర ప్రసాద్, విలాసాగరం సురేందర్ గౌడ్, నీలా శ్రీధర్, సిద్ధు నాయక్, నర్సింగరావు, జన్ను పద్మ, నర్సింగ్, గంజి రమేష్, రాచకట్ల కృష్ణ, కుసుమ జగదీష్, పాము శరత్, నల్ల మహాత్మ, గురిమిల్ల రాజు, కర్రు పావని, ఓరుగంటి కోటేశ్వర్ తదితర న్యాయవాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి, నవంబర్ 5 (తెహెల్కా న్యూస్)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నెలవారీ తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో కలెక్టర్ మాట్లాడి, విధుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోదాం భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం నిఘా కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్, ఆర్ అండ్ బి శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు సబ్బులు, నూనె పంపిణీ

-భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్



తెహెల్కా న్యూస్ నవంబర్ 5భువనగిరి

భువనగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి పారిశుద్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు సబ్బులు, నూనెను మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్రీవాణి మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని, వారి ఆరోగ్యం, సంక్షేమం కోసం పురపాలక సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రతిరోజూ చెత్త, మురుగుతో పనిచేసే కార్మికులకు ఈ సబ్బులు, నూనె ఎంతో అవసరమని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి, కౌన్సిలర్లు తాహెరా బాబ్లు మజర్ పాషా , పోలిశెట్టి అనిల్ కుమార్, పాశం అమర్ నాథ్, పచ్చల జగన్ మోహన్ ,బర్రె సంఘవి కరుణాకర్, మున్సి పల్ ఇంజనీర్, శానిటరీ ఇన్ స్పెక్టర్, జవాన్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కాషాయ జెండా పట్టుకున్న ప్రతి ఒక్కరూ నా నాయకులే: ఈటల రాజేందర్

-తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే లక్ష్యంగా ముందుకు సాగాలి

హైదరాబాద్, నవంబర్ 5 తెహెల్కా న్యూస్:

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు పాదయాత్ర, అమిత్ షా మహా పాదయాత్ర విజయోత్సవాలను పురస్కరించుకుని దేవరయాం జాల్‌లోని ఓఎన్‌వీ కన్వెన్షన్‌లో మల్కాజిగిరి పార్లమెంట్ ఆత్మీయ సమ్మేళనాన్ని ఎంపీ ఈటల రాజేందర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఆత్మీయ సమ్మేళనం మన దసరా అలాయ్ బలాయ్ లాంటిదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై స్పందించి పోరాటం చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని అన్నారు. ఈసారి తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాలుగు జిల్లాల పార్లమెంట్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు అన్నదమ్ముల్లా కలిసి పనిచేయాలని సూచించారు. తనకు ఇద్దరు వీఐపీలు మాత్రమేనని, వారే కార్యకర్తలు, ఓటర్లని స్పష్టం చేశారు. కార్యకర్తల ఐక్యతే పార్టీకి అసలైన బలమని, కాషాయ జెండా కట్టుకున్న ప్రతి ఒక్కరూ తన నాయకులేనని పేర్కొన్నారు. రైతుల ధర్నా, హైడ్రా, మూసీ ప్రక్షాళన, ఫీజు రీయింబర్స్‌మెంట్, అసైన్డ్ భూముల సమస్యలపై బీజేపీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు.



ఎలాంటి ఖర్చు లేకుండానే జవహర్‌నగర్ సభను విజయవంతం చేశామని చెప్పారు. ఆరు నెలల్లో డంపింగ్ యార్డ్‌ను తరలిస్తామని హామీ ఇచ్చారు. వేల కోట్ల రూపాయల నిధులను తీసుకురాగల సామర్థ్యం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఉందని ఈటల రాజేందర్ వెల్లడించారు.

మహబూబ్‌నగర్ జిల్లా యువజన, క్రీడా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న జిల్లా యువజన క్రీడా అధికారి (DY&SO), టైపిస్ట్ (కాంట్రాక్ట్ ప్రాతిపదికన) ఏసీబీ చిక్కారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్‌తెహెల్కా న్యూస్

మహబూబ్‌నగర్ జిల్లా యువజన మరియు క్రీడా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న జిల్లా యువజన క్రీడా అధికారి (AO-1) జక్కు రాజశేఖర్ రెడ్డి,టైపిస్ట్ (కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న) (AO-2) శ్రీ గోరె ఉమేష్‌లను, ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరు ఒక అధికారిక పనిని పూర్తి చేసేందుకు, అంటే ఆగస్టు 2026 నెలకు సంబంధించి వాలీబాల్ హాస్టల్ (SATG, మహబూబ్‌నగర్) క్రీడాకారులకు అందించిన భోజనానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రాసెస్ చేసి, ఆమోదించి, రూ. 3,10,000/- చెక్కును విడుదల చేసేందుకు గాను, ఫిర్యాదుదారుని వద్ద రూ. 1,00,000/- లంచం డిమాండ్ చేసి స్వీకరిం చారు.లంచంగా తీసుకున్న రూ. 1,00,000/- నగదును AO-1 వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. ఈ లంచం మొత్తాన్ని పంచుకోవాలనే ముందస్తు ఒప్పందం ప్రకారం, AO-1 తన కోసం మరియుAO-2 తరపున ఈ మొత్తాన్ని స్వీకరించారు. తద్వారా, ఈ అధికారులు తమ హోదాను దుర్వినియోగం చేసి, అక్రమ లబ్ధి పొందేందుకు తమ విధులను నిజాయితీ లేకుండా, అక్రమ పద్ధతిలో నిర్వహించారు. ప్రస్తుతం AO-1 మరియు AO-2లను అరెస్టు చేసి, నాంపల్లిలోని 'SPE & ACB కేసుల ప్రత్యేక న్యాయస్థానం' (Hon'ble Prl. Special Judge for SPE & ACB Cases) ముందు హాజరుపరిచి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచడమైనది.

సెల్ ఫోన్ నంబర్ - 1064 (టోల్ ఫ్రీ నంబర్):

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ '1064'ను సంప్రదించగలరు. తెలంగాణ ఏసీబీ ని సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB) మరియు ఎక్స్/ట్విట్టర్ (@Telangana ACB) ద్వారా సంప్రదించవచ్చు. తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి వీలుగా, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ (QR Code) ప్రదర్శించబడింది. ఫిర్యాదుదారుని పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.



అప్పుడే ఓటీటీలోకి వచ్చేస్తున్న 'జైలర్ 2' స్ట్రీమింగ్ ఎక్కడంటే?



సూపర్‌స్టార్ రజనీకాంత్ అభిమానులకు శుభవార్త. థియేటర్లలో సందడి చేసిన 'జైలర్ 2' త్వరలో ఓటీటీలోకి రానుంది. విడుదలైన నెలరోజుల్లోపే డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. నవంబరు 12 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని సదరు ఓటీటీ సంస్థ అధికారికంగా ప్రకటించింది. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం అక్టోబరు 15న దసరా కానుకగా పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. రజనీకాంత్ తనదైన స్టైల్, నెల్సన్ మార్క్ టేకింగ్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లోనూ ఈ సినిమా అందుబాటులోకి రానుంది. 'టైగర్ ముత్తువేల్ పాండియన్ తిరిగి వస్తున్నాడు. రీలోడెడ్ నవంబరు 12న జైలర్ 2 అమెజాన్ ప్రైమ్‌లో' అంటూ ప్రైమ్ వీడియో పోస్టర్‌ను విడుదల చేసింది. ఎస్.జే. సూర్య, మిథున్ చక్రవర్తి, సూరజ్ వెంజరమూడి, విద్యాబాలన్ కీలక పాత్రల్లో నటించారు. శివరాజ్‌కుమార్, మోహన్ లాల్, జాకీ ష్రాఫ్‌లతో పాటు హృతిక్ రోషన్ అతిథి పాత్రల్లో కనిపించారు. బాక్సాఫీస్ వద్ద 'జైలర్ 2' భారీ వసూళ్లు సాధించింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా రూ.800 కోట్లకు పైగా రాబట్టింది. భారత్‌లో రూ.541.65 కోట్ల గ్రాస్, విదేశాల్లో రూ.275.25 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు కథనంలో పేర్కొన్నారు. అత్యధిక వసూళ్లు సాధించిన తమిళ చిత్రంగా నిలిచినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఓటీటీలో ఈ సినిమా అన్‌కట్ వెర్షన్ కూడా అందుబాటులోకి వస్తుందనే ప్రచారం కోలీవుడ్‌లో జరుగుతోంది.

11 ఏళ్ల తర్వాత పాడినా చిక్కులే

'మాతృభూమి' పాటతో ఇరుక్కున్న సల్మాన్

బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ తన తాజా చిత్రం 'మాతృభూమి: మే వార్ రెస్ట్ ఇన్ పీస్' కోసం పాడిన పాట తీవ్ర వివాదానికి దారితీసింది. దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో 'తేరీ సెక్సీ బ్యూటీ' అంటూ సాగే పాట ఉండటంపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపు 11 ఏళ్ల తర్వాత సల్మాన్ గాయకుడిగా మారడం వార్తల్లో నిలిచినప్పటికీ, పాట సాహిత్యం మాత్రం నెటిజన్లకు ఆగ్రహం తెప్పించింది. నవంబర్ 4న విడుదలైన ఈ పాటలో సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ నటించారు. ముస్కాన్‌తో కలిసి సల్మాన్ ఈ గీతాన్ని ఆలపించారు. అయితే, 2020లో గల్వాన్ లోయలో భారత సైనికుల త్యాగాల ఆధారంగా తెరకెక్కిన సినిమాలో ఇలాంటి పాట పెట్టడంపై చాలామంది అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. "తేరీ సెక్సీ బ్యూటీ కా ఫ్యాన్ బన్ గయా హూ, మై దో పెగ్ పీకే ఏరోప్లేన్ బన్ గయా హూ" (నీ సెక్సీ అందానికి అభిమానినయ్యాను, రెండు పెగ్గులు తాగి విమానంలా మారిపోయాను) వంటి సాహిత్యంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ పాట విడుదలైన వెంటనే 'ఎక్స్' వేదికగా నెటిజన్లు సల్మాన్‌పై విరుచుకుపడ్డారు. "కల్నల్ సంతోష్ బాబు సహా 20 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయిన గల్వాన్ ఘటన ఆధారంగా తీస్తున్న సినిమాలో ఇంత అశ్లీలమైన పాట ఎలా పెడతారు? అమరవీరులంటే కనీస గౌరవం లేదా?" అని ఒక యూజర్ ప్రశ్నించారు. "ఒక జాతీయ హీరో పాత్రను ఏం చేశారు? అసలు దేశభక్తి సినిమాలో ఇలాంటి పాట అవసరమా?" అని మరో నెటిజన్ మండిపడ్డారు. విమర్శలు అక్కడితో ఆగలేదు. "మీరు 2016 కు ముందులా సరిగ్గా పనిచేయలేకపోతే, దయచేసి రిటైర్ అవ్వండి.



ఈ సినిమాలో యాక్టర్లందరికీ మంచి పేరొస్తుంది

'సమ్మర్ హాలిడేస్' దర్శకుడు శ్రీకర్ నయన్

'సమ్మర్ హాలిడేస్' చిత్రం కచ్చితంగా ఒక బ్లాక్‌బస్టర్‌గా నిలిచిపోతుందని, ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా గుర్తుండిపోతుందని ఆ చిత్ర దర్శకుడు శ్రీకర్ నయన్ బలమైన విశ్వాసం వ్యక్తం చేశారు. సినిమా ప్రీ రిలీజ్ వేడుకలో ఆయన మాట్లాడుతూ, ఈ సినిమాతో ముడిపడిన ప్రతి ఒక్కరిపై తనకున్న నమ్మకాన్ని పంచుకున్నారు. చిత్రంలో నటించిన పిల్లలతో తనకు ఏర్పడిన అనుబంధం గురించి చెబుతూ, షూటింగ్ పూర్తయ్యాక వారితో ఉండలేనేమోనని బాధగా ఉందని శ్రీకర్ భావోద్వేగంగా చెప్పారు. పిల్లల తల్లిదండ్రుల సంపూర్ణ సహకారం వల్లే ఈ సినిమా సాధ్యమైందని, తన నటీనటులందరికీ ఈ చిత్రంతో మరింత మంచి పేరు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యంగా, అమ్మమ్మ సుశీలమ్మ పాత్రలో సహజనటి జయసుధ నటన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని, ఆ పాత్రను ప్రేక్షకులు బాగా ఇష్టపడతారని శ్రీకర్ తెలిపారు. తన సాంకేతిక బృందం సినిమాకు వెన్నెముకగా నిలిచిందని ప్రశంసించారు. అలాగే, నిర్మాత ధీరజ్ మొగిలినేని, సంగీత దర్శకుడు సింజిత్‌ను ఈ సినిమాకు ఇద్దరు హీరోలుగా అభివర్ణించారు. నిర్మాత ధీరజ్‌ను తాను ఒక మెంటార్‌గా భావిస్తానని ఆయన పేర్కొన్నారు.కాగా, 'సమ్మర్ హాలిడేస్' చిత్రాన్ని మన చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ రూపొందించారు. కథా బలమున్న చిత్రాలను అందిస్తూ విజయ వంతమైన నిర్మాతగా, డిస్ట్రిబ్యూటర్‌గా పేరు తెచ్చుకున్న ధీరజ్ మొగిలినేని తన ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ మూవీని నిర్మించారు. మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, బేబి ఖుషి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం ఈ నెల 6న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, వాసుకి, జయసుధ, హర్షిణి, హర్షవర్ధన్ తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సాయి ప్రకాశ్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సింజిత్ యెర్రమల్లి సంగీతం సమకూర్చారు.



సౌత్ నటిననే వివక్ష చూపారు

కరణ్ జోహార్‌పై రెజీనా సంచలన ఆరోపణలు

ప్రముఖ నటి రెజీనా కసాండ్రా బాలీవుడ్‌పై, ముఖ్యంగా దర్శక నిర్మాత కరణ్ జోహార్‌కు చెందిన ధర్మ ప్రొడక్షన్స్‌పై సంచలన ఆరోపణలు చేశారు. తాను నటించిన 'కేసరి చాప్టర్ 2' సినిమా ప్రమోషన్లలో తనను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టారని, దక్షిణాది నటిని కావడం వల్లే ఈ వివక్ష ఎదురైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె వ్యాఖ్యలు భారత సినీ పరిశ్రమలో 'నార్త్ వర్సెస్ సౌత్' చర్చను మరోసారి రాజేశాయి. అక్షయ్ కుమార్ హీరోగా నటించిన 'కేసరి 2'లో ఆయన భార్యగా కీలక పాత్ర పోషించినప్పటికీ, ప్రమోషన్ల సమయంలో తన పేరును తొలగించారని రెజీనా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. "నాపై చిత్రీకరించిన పాటను విడుదల చేసి, సోషల్ మీడియాలో కనీసం ట్యాగ్ కూడా చేయలేదు. నేను సౌత్ ఇండియన్ నటిని కావడం వల్లే ఇలా చేశారా?" అని ఆమె ప్రశ్నించారు. ఇటీవల సౌత్ సినిమాలపై జాన్వీ కపూర్, రాధికా ఆప్టే చేసిన వ్యాఖ్యలపైనా ఆమె తీవ్రంగా స్పందించారు. ఉత్తరాది నటులు ఇలా బహిరంగంగా మాట్లాడటం వల్ల అనవసరంగా నార్త్-సౌత్ విభేదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. "ఒకవేళ సౌత్ సినిమాలలో పనిచేయడం ఇబ్బందిగా అనిపిస్తే, ఆ ప్రాజెక్ట్‌ల నుంచి బయటకు వెళ్లిపోవాలి. అంతేకానీ తర్వాత దాని గురించి మాట్లాడటం సరికాదు" అని ఆమె సూటిగా అన్నారు. బాలీవుడ్‌లో తనకు ఎదురైన అనుభవాన్ని, తోటి నటుల వ్యాఖ్యలను ముడిపెడుతూ రెజీనా చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే, రెజీనా ఆరోపణలపై ఇప్పటివరకు ధర్మ ప్రొడక్షన్స్ గానీ, కరణ్ జోహార్ గానీ స్పందించలేదు.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com